RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 218

శనివారం
జులై 26, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00

## రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ పోస్టు స్వీకరించను

**అమరావతి, వేదన్యూస్ :**

పదవీ విరమణ తర్వాత ఎటువంటి పోస్టును స్వీకరించబోను అని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని దారాపూర్ స్వగ్రామంలో ఆయన్ను ఇవాళ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత ఎటువంటి ప్రభుత్వ హొదాను స్వీకరించబోను అని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత తనకు కావాల్సినంత సమయం దొరుకుతుందని, అప్పుడు ఎక్కువ సమయాన్ని దారాపూర్, మిగతా 4వ పేజీలో..



# ఒరిజినల్ కార్యకర్త నారాజ్..!?

- అధికార పార్టీలో అసలైన వారి గుర్తింపుపై ప్రశ్నలు
- వలస నేతలకు ప్రాధాన్యతతో లోలోపల శ్రేణుల అంతర్మథనం!
- కష్టకాలంలోనూ 'చేతి'ని వీడని వారికి సముచిత స్థానం దక్కేనా?
- అస్తవ్యస్తమైన 'హస్తం' పరిస్థితులు మారేనా.. 'చేతులు' కలిసేనా?
- విభేదాలు సమసేనా..? ప్రభుత్వానికి సవాలుగా 'స్థానిక' ఎన్నికలు?
- అంతర్గత కలహాలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఇన్‌చార్జిలు చెక్ పెట్టేనా?
- పవర్‌ను నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి కీలకంగా లోకల్ బాడీ పోల్స్

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

దుక్కి దున్ని నారు పోసి.. నీరు పెట్టి.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను.. మార్కెట్ మాయాజాలంతో దళారులు గద్దలా తన్నుకెళ్తున్న పరిస్థితి నేటికీ కొనసాగుతున్నదని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ సంగతి అలా పక్కనబెడితే.. ఇదే మాదిరిగా ఎందరో కార్యకర్తలు పదేండ్ల పాటు కష్టపడి శ్రమించి.. అష్టకష్టాలు పడి కాంగ్రెస్ పార్టీని గ్రౌండ్‌లో నిలిపి విజయం సాధించి.. ఫలాలు పొందే సమయం రాగానే, గద్దల్లా వచ్చి కొందరు తన్నుకుపోతు న్నారని అధికార పార్టీ ఒరిజినల్ కార్యకర్తలు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో వలస నేతలకు ప్రయారిటీ ఇస్తుండటం పట్ల ఒకింత కినుక వహిస్తూనే.. మరో వైపున నారాజ్ అవుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి ఓ వేదికపైన ప్రకటించారు. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులున్నట్టు స్పష్టమౌ తోంది.! అధికార పార్టీ కేడర్‌లో 'ఒరిజినల్ వర్సెస్ వలస' నేతలు అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయని, అంతర్గత కలహాలు, విభేదాలకు ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులతో పాటు 'స్థానిక' ఎన్నికల ఇన్‌చార్జి చెక్ పెడితేనే పార్టీని.. 'స్థానిక' ఎన్నికల్లో 'పవర్'ను నిలబెట్టుకోగలరని రాజకీయ పరిశీలకు లు విశ్లేషిస్తున్నారు.

**విభేదాలు సమసేలా చర్యలేవి?**

రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో అధికార పార్టీలో పార్టీ, నామినేటెడ్ పదవుల పంపకంలో ఒరిజినల్ లీడర్లను కాదని వలసనేతలకు ప్రయారిటీ ఇస్తున్నారని, అది సరికాదని ఒరిజినల్ కాంగ్రెస్‌వాదులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలో వైవిధ్యతను సంతరించుకున్న సెగ్మెంట్లలో ఒకటి. కాగా, ఈ నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీలో అంతర్గత కలహాలు, విభేదాలు పోలీస్ స్టేషన్ల వరకు వెళ్లి కేసులు నమోదయిన పరిస్థితిని గమనించొచ్చు. అత్యధికంగా అధికార పార్టీ నేతలపైనే కేసులు నమోదయినట్టు వినికిడి. నియోజకవర్గ ఇన్‌చార్జి యువనాయకుడు వొడితల ప్రణవ్ క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పని చేస్తూ ముందుకు సాగుతున్నారు. కానీ, సెగ్మెంట్ పరిధిలోని అధికార కాంగ్రెస్ పార్టీలోని లీడర్ల మధ్య అంతర్గత విభేదాలు.. రాబోయే 'స్థానిక' ఎన్నికల్లో ఎఫెక్ట్ పడేలా ఉన్నాయని రాజకీయ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది.

**కార్యకర్తకు గుర్తింపు లభించేనా?**

సదరు హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాజకీయంగా ఉప ఎన్నికతో పాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కష్టకాలంలో 'చేతి'ని వీడని నేతలకు ప్రస్తుతం పార్టీలో కానీ పదవులలో కానీ సముచిత స్థానం లభించలేదని లోలోపల కాంగ్రెస్ శ్రేణులు మథనపడుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా వలస నేతలతో అధికార పార్టీకి 'లోకల్ పోల్స్'లో ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని కొందరు హెచ్చరిస్తున్నారు. రాబోయే 'స్థానిక' ఎన్నికల్లో విజయం ప్రజల్లో పలుకుబడి, పార్టీ పట్ల అంకితభావం, కమిట్‌మెంట్ ఉన్న లీడర్ల ఆధారి తంగా ఉంటుందని, అధికార పార్టీ రాజకీయ ముసుగులో ఇతర కార్యకలాపాలు చేసే వారికి ఉండబోదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతు న్నది. హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఓ మున్సిపాలిటీలో, ఓ మండలంలో అధికార పార్టీ నేతలు బహిరంగంగా దాడులకు దిగడం, అన్నీ తామై ముందుకు నడిపిస్తున్నట్టుగా ప్రవర్తిస్తూ.. ముందు నుంచి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకున్న వారిని పక్కకు పెట్టేలా ప్రవర్తిస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. ఈ సందర్భంలో సదరు సెగ్మెంట్‌లో అధికార పార్టీ అంతర్గత కలహాలకు చెక్ పెట్టడంతో పాటు.. పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం లభించేలా కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, 'స్థానిక' ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, సీఎం సన్నిహితుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దృష్టి సారించాలని కొందరు కార్యకర్తలు రిక్వెస్టు చేస్తున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయం




**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతూ ఎంఈఓ ఆఫీస్ పక్కనే ఓ ఇంట్లో పుస్తకాల డంపును ఏర్పాటు చేయగా డి వై ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు పట్టుకొని ఎంఈఓ కు, మీడియాకు సమాచారం అందించారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం మాజీ జెడ్పిటిసి కార్యాలయం పక్క షట్టర్లో పుస్తకాలను డంపు చేసి విద్యార్థులకు వారే స్వయంగా అధిక ధరలకు అమ్ముతున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మండిపడ్డారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. అదేవిధంగా ఎంఈఓ ఆఫీసుకు కూత వేటు దూరంలో పుస్తకాలు అమ్ముతుండడం అధికారులకు ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. వెంటనే పుస్తకాల స్టోర్ ను సీజ్ చేసి విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు.

## వానలు తగ్గాక సమస్య పరిష్కరిస్తాం

- మండల విద్యుత్ అధికారి హరిబాబు
- "వేద న్యూస్" కథనానికి స్పందన





వేద న్యూస్

పొంచి ఉన్న ప్రమాదం..!

- భయాందోళనలో దళిత కుటుంబాలు

వేద న్యూస్, నల్లబెల్లి :

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ ప్రమాదం ముప్పుగా మారింది. దండు మరియా, నాగెల్లి సౌందర్య, దండు సదయ్యలకు చెందిన ఇండ్లపై కరెంట్ స్తంభాల మధ్య ఉన్న తీగలు జారి, ఇండ్లకు అంటుకునే స్థితిలో వేలాడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల మధ్య, ఈ విద్యుత్ తీగలు మరింత క్రిందకు జారిపోవడంతో దళిత పేద కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయి. వర్షం వస్తే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎలాంటి దుర్ఘటనలు జరగకముందే, సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ తీగలను బిగించాలని, అలాగే ఇండ్లపై నుంచి వెళ్లే లైన్లను సురక్షితంగా తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.ఈ విషయాన్ని మానవతా కోణంలో పరిగణనలోకి తీసుకుని, మండల జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**వేద న్యూస్, నల్లబెల్లి :**

నల్లబెల్లి మండలం ఎస్సీ కాలనీలో స్తంభాల మధ్య విద్యుత్ తీగలు ఇండ్లపై వేలాడుతుండటంతో.. వర్షాల నేపథ్యంలో దళిత కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయి. ఈ విషయాన్ని "వేద న్యూస్" తెలుగు దినపత్రిక శుక్రవారం ప్రధాన సంచికలో "పొంచి ఉన్న ప్రమాదం!" అనే శీర్షికతో వార్తా కథనాన్ని ప్రచురించగా, సదరు కథనానికి స్పందన వచ్చింది. మండల విద్యుత్ అధికారి హరిబాబు స్పందించి.. దళిత కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు.ఇండ్లపై విద్యుత్ తీగలు వేలాడుతున్న దృశ్యాన్ని చూసి.. వర్షాలు తగ్గిన వెంటనే ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారుల స్పందనతో ప్రజల్లో కొంత ఊరటవచ్చింది.ప్రాణహాని ప్రమాదాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్న స్థానికుల డిమాండ్‌కు అధికారులు స్పందించిన తీరు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేసిన "వేద న్యూస్" తెలుగు దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

### పీజీఈసెట్, లాసెట్ కౌన్సెలింగ్
## షెడ్యూల్స్ విడుదల

**వేద న్యూస్, హైదరాబాద్:**



వచ్చే 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీతో పాటు లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. పీజీఈసెట్, లాసెట్‌కు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి శుక్రవారం నాడు విడుదల చేసింది ఈ రెండు సెట్లకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.లాసెట్ 2025కి సంబంధించి ఈ నెల 26వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఇవ్వనున్నారు. 16, 17వ తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తారు. ఆగస్టు 22వ తేదీన సీట్లు కేటాయింపు జరుగుతుంది. అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 22 నుంచి 25వ తేదీలోపు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఇక పీజీఈసెట్ 2025 అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 26వ తేదీన టిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లకు అవకాశం ఇవ్వనున్నారు. 11, 12వ తేదీల్లో మొదటి విడతగా వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. ఆగస్టు 16వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుంది. ఆగస్టు 18వ తేదీ నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

# ప్రమాదకరంగా మారిన రోడ్డు..

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం సమీపాన కొదురుపాక వెళ్లే రహదారి కల్వర్టు ను అనుకోని రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షాకాలం వచ్చిందంటే, వాహనదారులకు ఈ కల్వర్టు,ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపురిస్తుంది. అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా గుంతలలో మొరంబోసి చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై పరిస్థితి ఏర్పడుతుంది. జరగరాని ప్రమాదం జరిగితే మరి ఎవరు బాధ్యత వహిస్తారు అని మండల ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించారు .రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రంగం శాశ్వత పరిష్కారం చూపి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని అలాగే నూతన బ్రిడ్జి ని నిర్మించాలని,ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం జులై 26, 2025

# నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం

**- ఎస్పీ మహేష్ బి గీతే**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

పోలీస్ జగిలాలు (పోలీసులు డాగ్స్)నేర పరిశోధన,భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణ,విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నామని ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ..విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ,ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు ((డ్రగ్స్),బాంబులు (ఎక్స ప్లసివేస్), ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో వీటి పని తీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ,వైద్య సంరక్షణ,మరియు తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు.ఎస్పీ వెంట వేములవాడ ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్ర



శేఖర్ రెడ్డి,సిఐలు కృష్ణ,మొగిలి, నటేష్, లు,ఆర్ఎస్ఐలు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్,
ఆర్ఐలు రమేష్, యాదగిరి, ఎస్.ఐ సురేష్, శ్రీనివాస్, కిరణ్, పాల్గొన్నారు.



## బాధితులకు భరోసా, నమ్మకాన్ని కల్పించాలి

**- సీపీ సన్ ప్రీత్ సింగ్**

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.




## రేపు 'వాస్కులర్' వారి ఉచిత వైద్య శిబిరం

**= సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా..**

**= సత్యసాయి బాబా సేవా సమితి కన్వీనర్ సతీష్ కుమార్**

**వేద న్యూస్, జమ్మికుంట:**

భారతదేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సత్యసాయి సేవ సమితి విస్డం కాలేజీ ప్రక్కన కాలేజీ రోడ్ వద్ద నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రూ.5 వేలు విలువచేసే రక్తనాళాల సర్జన్ కన్సల్టేషన్ వైద్య పరీక్షలను ఫ్రీగానే చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నమిండ్ల శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు



**వేద న్యూస్, హనుమకొండ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్ కి టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 62,63 డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ సయ్యద్ రజాలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లల పట్ల జాగ్రత వహించాలి

**వేద న్యూస్, చొప్పదండి రామడుగు :**

నేటి పిల్లలే రేపటి బావి భారత పౌరులు అనే విషయం ప్రతి తల్లిదండ్రులు గుర్తెరిగి వారి ఎదుగుదల పట్ల బాధ్యతగా ఉండాలని ఎంపిడిఓ రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. ప్రతి వారం అంగన్ వాడిల ఆధ్వర్యంలో జరిగే శుక్రవారం సభ రామచంద్రాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమూర్తులకు సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన నిర్వహించిన కార్యక్రమాలకు ఎంపిడిఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువు తో పాటు ఆట పాటలు మంచి పోషక ఆహారం పిల్లలకు అందిస్తున్నారనే విషయం తల్లిదండ్రులు గుర్తెరగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, అంగన్ వాడి సూపర్ వైజర్ సుధారాణి, టీచర్ లు, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**వేద న్యూస్, వీర్నపల్లి :**

వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, ఓపీ రిజిస్టర్, మందులు, వైద్యం అందించే గదులను పరిశీలించారు. పీ హెచ్ సీ ద్వారా నిత్యం ఎందరికి వైద్యం అందిస్తున్నారో డాక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు.దవాఖాన కు వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యల పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్అండ్ బీడీఈకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పర్మిషన్ లేని కళాశాలపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి

**వేద న్యూస్, కరీంనగర్ ప్రతినిధి :**

కరీంనగర్ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్మిషన్ లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిఐఈఓ సూపర్డెంట్‌కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి అభిలాష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పర్మిషన్ లేకుండా నడుస్తున్న కళాశాలలను గుర్తింపు రద్దు చేయాలని హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుగా దోపిడీకి పాల్పడుతున్నారు జూనియర్ కళాశాలల యజమాన్యం పైన కూడా డిఐఈఓ స్పందించాలి వివిధ కోర్సుల బోర్డు పెట్టుకొని పేద విద్యార్థులతో చెలగాటమాడుతున్నారు ఒకే క్యాంపస్ పర్మిషన్ తీసుకొని అనేక క్యాంపస్లో నడుపుతూ విచ్చలవిడిగా యజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా అధికారులు ఎందుకు విచారణ జరపడం లేదు తక్షణమే జిల్లా విద్యాధికారురీ పర్మిషన్ లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాలలను మూ



సివేసి యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని కోరారు. పర్మిషన్ లేకుండా నడుపుతున్న కళాశాలలు శ్రీ చైతన్య(1,రేకుర్తి క్యాంపస్2,కోర్టుక్యాంపస్3, మంకమ్మ తోట క్యాంపస్ )ట్రినిటీ 1రేకుర్తి2 సాలె నగర్ ఏసీ క్యాంపస్ జూనియర్ కళాశాలలు, సహస్ర కొత్తపెల్లి జూనియర్ కళాశాల మరికొన్ని కళాశాలలకు పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయి వీటిని విచారణ జరిపి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మని తేజ, ఉమామహేశ్వర్, నిపున్, నైనేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుధా బ్యాంకు 26వ వార్షికోత్సవం




**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

స్థానిక త్రివేణి గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్ లో సుధా బ్యాంక్ 26వ వార్షిక సర్వసభ సమావేశం జరిగింది. గత 26 సంవత్సరాలుగా సుధా బ్యాంక్ లాభాలను వాటాదారులకు డివిడెంట్ రూపంగా పంచుతూ సమాజ పురోభివృద్ధికి తమ వంతు బాధ్యత వహిస్తుందని బ్యాంకు వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలియజేశారు. గత సంవత్సరానికి 7 బ్రాంచులుగా ఉన్న సుధా బ్యాంక్ ,ఈ ఆర్థిక సంవత్సరంలో హయత్ నగర్ చౌటుప్పల్ లో మరో రెండు బ్రాంచ్ లు కొత్తగా ఏర్పాటు చేయబోతున్నట్లు ,రాబోయే సంవత్సరంలో మరో మూడు బ్రాంచీలు ఏర్పాటు చేయబోతున్నట్లు సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలియజేశారు. ఈ వాటాదారుల వార్షిక సర్వసభ్య సమావేశానికి బ్యాంక్ చైర్మన్ మీలామహదేవ్ అధ్యక్షత వహించి వాటాదారులకు స్వాగతం తెలియజేశారు. వార్షిక పద్దులను మేనేజింగ్ డైరెక్టర్ ప్రవేశపెట్టి వాటాదారులచే ఆమోదింపజేశాడు. చైర్మన్ నివేదికను బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్ సమర్పించగా ,బ్యాంకు వైస్ చైర్మన్ శ్రీమతి పొనుగోటి నిర్మల మహిళలు తమ సొంత ప్రణాళికలతో బ్యాంకింగ్ సౌకర్యాలను అందిపుచ్చుకొని సమాజంలో మరింత ముందుకు నడవాలని తెలిపారు. ఈ సంవత్సరానికి వచ్చిన ఒక కోటి 66 లక్షల(1,66,08,510) లాభాన్ని వివిధ రిజర్వులకు మళ్ళించగా వాటాదారులకు 15శాతం డివిడెంట్ పంచుతున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు. తన 28 సంవత్సరాల సుదీర్ఘ పనివిధానంతో సుధా బ్యాంక్ ఈరోజు జాతీయ అంతర్జాతీయ స్థాయి సంస్థల మెప్పు పొంది ఇటీవల ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందినట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో ఆనంతుల ప్రభాకర్, కామ్లేకర్ శంకర్ లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, బాణావత్ సుజాత,బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ చైర్మన్ స్వామి వెంకటేశ్వర్లు డైరెక్టర్లు, ఇరుకుళ్ళ చెన్నకేశవ రావు, వెంపటి వెంకటరమణ, పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రముఖ నాయకులు పెద్దిరెడ్డి రాజా ,ప్రముఖ వర్తకులు తోట శ్యాంప్రసాద్, సుధా బ్యాంకు సిబ్బంది, పుర ప్రముఖులు వాటాదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత రూ.1 లక్ష మంజూరు

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిచేసిన లబ్ధిదారులకు లక్ష రూపాయలను వారి బ్యాంక్ ఖాతాలో జమ అయినయని తెలిపారు. నిర్మాణ పనులు మొదలు పెట్టని లబ్ధిదారులు త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని సూచించారు. నిర్మాణ పనులు చేపడుతున్న లబ్ధిదారులకు దశలవారీగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులు తోడేటి దేవవ్వ బేషమేట్ వరకు పని పూర్తి కావడంతో లక్ష



రూపాయలు ఖాతాలో జమకవడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిగుళ్ళ విజయ్, మాజీ ఎంపిటిసి యాస తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోషాల్ గౌడ్ మల్లయ్య, డి. సంతోష్, లక్ష్మణ్ రెడ్డి, లింగం పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు



**వేద న్యూస్, వేములవాడ రూరల్ :**

వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చింది. మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఇబ్బందులు దూరం చేసింది.కలెక్టర్ బుధవారం వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కట్టెల పొయ్యి పై వంటలు సిద్ధం చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బంది పడుతుండడాన్ని గుర్తించారు. వెంటనే ఆ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందజేశారు. దీంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆహార పదార్థాలను గ్యాస్ స్టవ్ పైనే సిద్ధం చేశారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ తో తమ పాఠశాలలోని కట్టెల పొయ్యి దూరమై గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి రావడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగురాలి సమస్య వెంటనే పరిష్కరించాలి




**వేద న్యూస్, వీర్నపల్లి :**

వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న దివ్యాంగురాలైన మహిళ తన ఇంటికి వెళ్ళేందుకు నాలా అడ్డుగా ఉందని, తనకు మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదని, తన పురాతన పెంకుటిల్లు ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.నాలాపై సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేయాలని, దివ్యాంగురాలుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. వన్ పల్లి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులకు ఇలాంటి సమస్యలు ఉన్న పేదవారిని మరోసారి పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే



**వేద న్యూస్, శాయంపేట:**

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పత్తిపాక కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా సమగ్ర శిక్ష గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్ బి మన్మోహన్, శాయంపేట మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సి ఆర్ పి లు అంజని, నారాయణ, అశోక్, మనోజ్, సురేందర్ , కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పారిశుధ్ధ్య కార్మికులపై చర్యలు

**- లంచం అడిగినందుకు విధుల నుంచి తొలగింపు**

**వేద న్యూస్, గోదావరిఖని :**

గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్ధ్య కార్మికులు హనుమంతు, లావణ్యలను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన కలెక్టర్, రోగుల వద్ద నుంచి ఈ సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తక్షణమే చర్యలు తీసుకున్నారు. డబ్బులు ఇవ్వని రోగుల వద్ద పనులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడైంది.ఈ నేపథ్యంలో హనుమంతు, లావణ్యలను ఆసుపత్రి పరిసరాల్లోకి అనుమతించవద్దని వైద్య సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించాలన్న సంకల్పంతో పనిచేస్తోంది. ఇలాంటి చర్యలు ఆ లక్ష్యాన్ని భంగపెట్టేలా ఉంటాయి,అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అవినీతిపరులపై కఠినచర్యలు తీసుకుంటామని,మరోవైపు,ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిని గుర్తించి తొలగించకపోతే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సును రద్దు చేస్తామని ఆయా ఏజెన్సీలను కలెక్టర్ హెచ్చరించారు.

### మండల రజక సంఘం అధ్యక్షుడిగా

## మావురపు రాములు




**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మావురపు రాములు ఎన్నికైన సందర్భంగా వారిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, కడారి శంకర్, నెరుమట్ల మల్లేశం, చుప్ప శ్రీనివాస్, తోడేటి డేవిడ్, పత్తిపాక నరేశ్, గడమల్ల గంగారాం, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోడీ కానుకగా సైకిళ్ళ పంపిణీ

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

శనివారం ఉదయం 10 గంటలకు హుస్నాబాద్ లోని మార్కెట్ యార్డు వద్ద మోడీ కానుకగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుక సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్ హాజరవుతారని, నియోజకవర్గ పరిధిలోని నాయకులు ప్రజాప్రతినిధులు కూడా హాజరవుతారు వెల్లడించారు. మండలం నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ కోరారు.

## ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో మోడల్ ఎలక్షన్స్



**వేద న్యూస్, కరీంనగర్ :**

విద్యార్థులకు ప్రజాస్వామ్య విధి విధానాల్లో భాగంగా ఓటు విలువను తెల్పుతూ ఎన్నికలపై అవగాహన పెంచడానికి పట్టణంలోని అశోక్ నగర్ లోని ఎస్ ఆర్ డీజీ స్కూల్లో మోడల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎస్ ఆర్ స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ శశిధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని మంచి పరిపాలనకు అర్హులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు తప్పక వేయాలని ఓటు చాలా విలువైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులు..

**వేద న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.

# కాంగ్రెస్ అంటేనే మోసం..మోసం అంటేనే కాంగ్రెస్..!

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**దఋ్యాణు, చొప్పదండి:**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ భరోసానిచ్చారు. శుక్రవారం రోజు పట్టణ, మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ జెండా ఎగురా వేసి, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు. భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్ళ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణలకు సూచించారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు గుర్రుగా ఉన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో చొప్పదండి మండలంలో మెజారిటీ సీట్లు గెలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సమిష్టి గా కలసికట్టుగా పని చేయాలని ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

# మా సారు మాకు కావాలి



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ కిషన్ దాస్ పేట పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు బదిలీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమై మాట్లాడారు. ఈ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 112 ఉన్నారని, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 97 మంది విద్యార్థులు చదువు తున్నారని అన్నారు. మిగతా విద్యార్థులు ప్రైమరీలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు నలుగురు ఉన్నారని ఇప్పుడు డిప్యూటేషన్‌పై ఒక ఉపాధ్యాయుడిని వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడం వల్ల విద్యార్థులు వారి చదువును నష్టపోతున్నారని వాపోయారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ప్రైవేటు పాఠశాలలో నుండి విద్యార్థులను తీసుకువచ్చి ఈ పాఠశాలలో చదివించడం జరుగుతుందని అన్నారు. ఇటు తల్లిదండ్రుల సంకల్పం, గ్రామస్తుల కృషి,

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాలలో విద్యార్థులను చేర్పించినారని ఇప్పుడు ముగ్గురు ఉపాధ్యా యులు ఉండటం ఇంతమంది విద్యార్థులకు బోధించడం కష్టంగా ఉంటుందని దీంతో విద్యార్థులు తమ చదువులు నష్టపోవడం జరుగుతుందని తల్లిదండ్రులు అన్నారు.గత 12 సంవత్సరాల నుండి విద్యార్థులు లేని ఎంపీపీ ఎస్ పాఠశాలలో బడిబాట కార్య క్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచు కొని పాఠశాలను బతికించుకుంటున్న తరు ణంలో నలుగురు ఉన్న ఉపాధ్యాయులలో ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పంపిం చడం వల్ల విద్యార్థులు తమ విద్యను నష్ట పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ప్లే కార్డుల తో నిరసన వ్యక్తం చేశారు.డిప్యుటీషన్ పై వెళ్ళి న ప్రశాంత్ అనే టీచర్ ను మళ్ళీ ఇక్కడకు తీసుకురావాలని అప్పటివరకు మధ్యాహ్న భో జనం చేయమని విద్యార్థులు మారం చేయగా వారి తల్లిదండ్రులు నచ్చజెప్పగా మధ్యాహ్న భోజనాలు చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, డీఈవో స్పందించి విద్యార్థుల సంఖ్య ను అనుగుణంగా డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడిని ఇదే పాఠశాలకు పంపిం చాలని లేదా వేరే ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయాలని కోరారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి వద్ద ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ పంజ సంపత్ కుమార్ అధ్యక్షతన ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మాటి నరసయ్య, సద్ది లక్ష్మారెడ్డి,రాంరెడ్డి, జిల్లా నాయకులు గౌస్, శ్రీనివాస్ ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ ఇది శుభ పరిణామం ఎల్లారెడ్డిపేటలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వ పథకాలను ముందుకు నడిపిస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ముందుకు సాగుతున్న ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులను కొనియాడారు. ఎల్లో జర్నలిజం చేయవద్దని నిజాన్ని నిర్భయంగా రాసే స్వేచ్ఛ కలిగి ఉండాలని తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని, స్వేచ్ఛాయుతంగా నిజంగా నిర్భయంగా రాయాలని ఆయన అన్నారు. లక్ష్మారెడ్డి గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులకు అండగా ఉంటుందని, ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా అండదండగా ఉంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటుగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్, గాంధీ బాబు,రెడ్డి మల్ల సత్యనారాయణ,రమేష్ నారాయణ, భూ శంకర్, రాకేష్ ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**




విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆన్ అకాడమీ పేరుతో జే.ఈ.ఈ మెయిన్స్, నీట్ పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి రోజూ 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తరగతుల్లో శిక్షణ తీసుకొని పోటి పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. మనకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.పిల్లల ఆంగ్ల భాష స్కిల్ పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి తరువాత విద్యార్థులకు మెడికల్ సైడ్ ఆసక్తి ఉంటే నీట్ శిక్షణ, ఇంజనీరింగ్ ఆసక్తి ఉన్న విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలోని 13 కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్ అకాడమీ పేరు తో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు శిక్షణ తరగతులను ప్రారంభించి దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రస్తుతం జిల్లాలోని మిగిలిన 26 రెసిడెన్షియల్ పాఠశాలలో శిక్షణ ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 8 నుంచి 12వ తరగతులు విద్యార్థుల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని రెగ్యులర్ అకాడమిక్ తో పాటు అదనంగా నేర్చుకోవాలని,ఈ తరగతుల వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం జులై 26, 2025

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తాం

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి, నాయకత్వంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్, బోయినిపల్లి బీజేపీ జెడ్పిటిసి ఎన్నికల ప్రభారీ దుబాల శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మాయమాటలను, నాటకాలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీల మోసం ప్రజలకు అర్థమైందని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో, మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి



అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైం దన్నారు.దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు.అర కోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బోయినిపల్లి బిజెపి జెడ్పిటిసి కన్వీనర్ బొంగోని అశోక్ గౌడ్, మండల నాయకులు శక్తికేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జూలై 26 న ఎన్ హెచ్ఎం నాలుగవ తరగతి

# ఉద్యోగులు మహాధర్నా

**వేదన్యూస్, వరంగల్ జిల్లా :**



హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో జూలై 26న నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 26 శనివారం జరిగే ఎన్హెచ్ఎం నాలుగో తరగతి సిబ్బంది ఉద్యోగులంతా ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పని చేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

సైదాబాద్ జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటనపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. జైలు సూపరింటెండెంట్ కు మెమో జారీ చేశారు. జువైనల్ హోమ్ బాలలు తప్పించుకుపోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు. ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయారు. ఈ ఘటనపై సచివాలయంలో మంత్రికి జువైనల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువైనల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రోబేషన్ సూపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకీ లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకీ కనుక్కునేందుకు పోలీసుల సహాయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.

## హీరోయిన్ల ఫోన్లను రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారు..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**



సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు. ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పాడని అన్నారు.ఇవాళ కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఢిల్లీలో పెద్ద పంచాయతీ అవుతుందని పేర్కొన్నారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్పై తేల్చేవరకు కేబినెట్ మీటింగ్కు రామని మంత్రులు చెప్పారంట అని అన్నారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు.

## బాలికపై ముగ్గురు అత్యాచారం..

**భువనేశ్వర్, వేద న్యూస్,**



ముగ్గురు వ్యక్తులు ఒక బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె గర్భవతి అని తెలియడంతో సజీవంగా పాతిపెట్టేందుకు ప్రయత్నించారు. సకాలంలో ఆ బాలికను రక్షించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బీజేపీ పాలిత ఒడిశాలో ఈ దారుణం జరిగింది. జగత్పూర్ జిల్లాలోని బనాష్బారా గ్రామానికి చెందిన భాగ్యధర్ దాస్, పంచనన్ దాస్ అన్నాదమ్ములు. సహచరుడైన తుళు బాబుతో కలిసి 15 ఏళ్ల బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు.కాగా, ఆ బాలిక గర్భందాల్చింది. ఆమె ఐదు నెలల గర్భవతి అని తెలిసిన ఆ ముగ్గురు ఆందోళన చెందారు. డబ్బులు ఇస్తామని, అబార్షన్ చేయించుకోవాలని ఆమెను బెదిరించారు. ఆ బాలికను ఒకచోటకు పిలిపించారు. ఆమెను సజీవంగా పాతిపెట్టేందుకు ముందుగానే పెద్ద గొయ్యి తీశారు.మరోవైపు అక్కడకు చేరుకున్న ఆ బాలికను అబార్షన్ చేయించుకోవాలని ఆ ముగ్గురు బలవంతం చేశారు. లేకపోతే సజీవంగా గోతిలో పాతిపెడతామని బెదిరించారు. ఆ గొయ్యి చూసిన బాలిక భయాందోళన చెందింది. ఆమె కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. స్పందించిన స్థానికులు ఆ బాలికను కాపాడారు. ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా, బాధితురాలి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అన్నాదమ్ములైన భాగ్యధర్ దాస్, పంచనన్ దాస్ను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడు తుళు బాబును అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## రిటైర్మెంట్ తర్వాత
## ప్రభుత్వ పోస్టు స్వీకరించను

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి, నాగపూర్లో గడ పనున్నట్లు ఆయన తెలిపారు. సీజేఐ గవాయ్ ఈ ఏడాది నవంబర్లో రిటైర్ కానున్నారు. స్వగ్రామంకు విచ్చేసిన గవాయ్కు భారీ సంఖ్యలో ప్రజలు స్వాగతం పలికారు. కేరళ, బీహార్ మాజీ గవర్నర్, తండ్రి ఆర్ఎస్ గవాయ్ స్మారకం వద్ద నివాళి అర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన వార్షిక కార్యక్రమంలో పాల్గొన్నారు. దారాపూర్ మార్గంలో నిర్మించనున్న గేట్కు ఆయన శంకుస్థాపన చేశారు. ఆ గేట్కు ఆర్ ఎస్ గవాయ్ పేరు పెట్టనున్నారు.

# రేవంతన్న థ్యాంక్స్

- మామునూరు ఎయిర్ పోర్టుకి నిధులిచ్చినందుకు
- ఇది వరంగల్ ప్రాంత దిశను మార్చేసే ప్రాజెక్టు
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పష్టీకరణ

**వేద న్యూస్, హైదరాబాద్ :**

వరంగల్ ప్రాంత దిశదశను మార్చేసే మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా అందుకు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు



నిర్ణయించినట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళ లోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తు న్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు.ఎయిర్ పోర్టు పూర్త యితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి





- **జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్**

**హనుమకొండ, వేదన్యూస్ :**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ఎక్కువ జరిగేలా,అలాగే సి సెక్షన్లను తగ్గించేలా అవగాహన కలిపించడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ అరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖాన ,ఆర్బీఎస్కే వైద్య అధికారులు, ఆరోగ్యశ్రీ,108 ,టీ హబ్,తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అ.అప్పయ్య జిల్లాలో జరుగు ఆరోగ్య కార్యక్రమాలపై ,సీజనల్ వ్యాధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ బి ఎస్ కే బృందాలు ఏ విధంగా స్కూల్స్, అంగన్వాడి కేంద్రాల్లో సేవలు అందిసున్నారు,ఏ విధమైన సమస్యలు గుర్తిస్తున్నారు ,ఫాలో అప్ సేవలు తెలుసుకుని వారికి నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఆర్బీఎస్కే పోర్టల్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి లలో ప్రసవాలు జరిగేలా,సి సెక్షన్ తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని,ఆరోగ్య మహిళా క్లినిక్ ల నుండి రెఫర్ చేసిన వారికి తగిన ఫాలోవప్ చేయాలని,రక్త హీనత గుర్తించిన గర్భిణి లకు తగిన వైద్యం అందించాలన్నారు.టీబీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నటువంటి గుర్తించిన ఐరిస్క్ గ్రూపులకు చెందిన వారికి పిహెచ్సి లేదా ఆరోగ్య ఉప కేంద్రాలలో లక్షణాలను బట్టి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని అలాగే ఎక్సే నాట్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రణాళిక ప్రకారం ఐ రిస్క్ వారిని పరీక్షించాలన్నారు. ఎన్సిడి కార్యక్రమంలో గుర్తించిన టువంటి బీపీ మరియు షుగర్ వ్యాధి గ్రస్తులు మందులు రెగ్యులర్గా వాడుతున్నారా లేదా సరిగా ఫాలో అప్ చేయాలని, ప్రభుత్వం అందించే చికిత్స వైపు ఎక్కువ మందిని ప్రోత్సహించాలన్నారు. సంబంధిత ప్రోగ్రాం అధికారులు తమ యొక్క కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పర్ఫామెన్స్ సరిగా లేనటువంటి ఉప కేంద్రాలలో పర్యవేక్షణ మరింత మెరుగ్గా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య,డాక్టర్ మదన్మోహన్ రావు,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డీఆర్. మహేందర్, హిమబిందు,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్,డాక్టర్ మంజుల,అఖిల్,108 కో ఆర్డినేటర్, డెమో అశోక్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు , బస్తీ దవాకాన వైద్యులు పాల్గొన్నారు.

# ఏసిపి మాధవి కుటుంబానికి పరామర్శ

**కరీంనగర్, వేదన్యూస్ :**

కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఏసీపి గా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ ఇటీవల గుండె పోటుకు గురై మృతి చెందడంతో శుక్రవారం కరీంనగర్ లోని కట్టరాంపూర్ లోగల ఆయన కుటుంబసభ్యులను మరియు ఆయన భార్య అయిన హుజురాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఏసిపి మాధవి ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి లు పరామర్శించారు. మహేశ్ కుమార్ చిత్రపటానికి నివాళ్ళర్పించారు. ఆయన మృతికి గల కారణాలను తెలుకొని విచారం వ్యక్తం చేశారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో మంచి పేరు తెచ్చుకున్నాడని,ఫిర్యాదు దారులతో గౌరవ మర్యాదలతో మాట్లాడేవాడని,కేసుల పరిష్కారం కోసం తన పరిధిలో కృషి చేసేవాడని,మంచి మానవత్వం కలిగిన అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని అలాంటి అధికారి అనారోగ్యంతో బాధపడి, గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని వారి మృతి పట్ల సిపిఐ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు వెంకటరెడ్డి తెలిపారు. నివాళు లర్పించి పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి



పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ ఉన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073